క్లుప్తంగా

ఓటరు నమోదు కేంద్రం పరిశీలన



ఓటరు నమోదు వివరాలు తెలుసుకుంటున్న ఎన్నికల రోల్ అబ్జర్వర్ నిర్మల

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఓటరు నమోదు కేంద్రాన్ని శనివారం జిల్లా రోల్ అబ్జర్వర్ నిర్మల పరిశీలించారు. బీఎల్ఓల విచారణలో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆమె రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, ఆర్ఐ మల్లికార్జున్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల శ్రమదానం



రాచకాల్వలో గుర్రపుడెక్క ఆకును తొలగిస్తున్న రైతులు

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన రాచకాల్వలో రామన్నపేట మండలం తుర్కపల్లి వద్ద మండలంలోని ఎన్జి కొత్తపల్లి గ్రామానికి చెందిన పదిమంది రైతులు శనివారం శ్రమదానం చేశారు. మండలంలోని రామగిరికి చెందిన టీటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల వెంకటరమణారెడ్డి నేతృత్వంలో తుర్కపల్లి వద్ద రాచకాల్వలో అడ్డుగా ఉన్న గుర్రపుడెక్క ఆకును తొలగించారు.

ఉరుమడ్లలో సురక్ష డే

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఐసీడీయస్ ఆధ్వర్యంలో సురక్ష డే కార్యక్రమాన్ని శనివారం ప్రజ్వల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు లైంగిక వేధింపులు, వివక్ష, బాల్య వివాహాలు, బడి మూసివేత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల లో గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనువాస్‌రెడ్డి, సీడీపీఓ కవిత, ఏసీడీపీఓ వెంకటమ్మ పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి

చిట్యాల: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి నిధులు కేటాయించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్ట సరోజ, నారబోయిన శ్రీనువాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాల పండుగ



బోనమెత్తుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చండూరు : చండూరు మున్సిపల్ పరిధిలో కాటమయ్య బోనాల పండుగను గౌడ కులస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. బోనాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బోనం ఎత్తుకున్నారు. కార్యక్రమంలో ఆ కుల సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి



బీపీఎంను సన్మానిస్తున్న సహ ఉద్యోగులు

శాలిగౌరారం: తపాలాశాఖ అందించే వివిధ రకాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ సూర్యాపేట సబ్‌డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదిరెడ్డి కోరారు. మండల కేంద్రానికి చెందిన తపాల బీపీఎం శేషం జగన్మోహనాచార్యులు పదవీవిరమణ పొందిన సందర్భంగా మండలంలోని వల్లాల సబ్‌పోస్టు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సన్మాన సభలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెడ్‌పోస్టుమాస్టర్ యాదగిరి, ఎంఎ వేణు, ఈడిలు లింగయ్య, ఉప్పలయ్య, నాగరాజు, బిపిఎంలు దశరథ, లక్ష్మణ్, పాల్గొన్నారు.

పెన్షన్ ఇవ్వాలి


నల్లగొండ రూరల్ : ఆర్టీసీలో రిటైర్డ్ అయిన వారికి పెన్షన్ ఇవ్వాలని పదవి విరమణ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందం, జిల్లా యాదయ్య, నర్సయ్య, శంకరయ్య సీఎం కేసీఆర్‌కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

లెవీగళ్లకు వ్యతిరేకంగా పోరు

- నిజాం సైన్యాలను తరిమికొట్టిన నకిరేకల్ ప్రాంత వాసులు
- సభలు, సమావేశాలతో గ్రామీణుల్లో చైతన్యం
- రజాకార్ల కాల్పుల్లో నేలకొరిగిన వీరులు ఎందరో..



రజాకార్లను తరిమికొట్టిన నోముల గ్రామం



నకిరేకల్ పట్టణ వ్యూ

నకిరేకల్: వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాంపై పోరు సలిపిన చరిత్ర ఊరూరా ఎందరో యోధులను గన్న చరిత్ర నకిరేకల్‌కు ఉంది. దొరల పటేండ్ల పట్వారీల దౌర్జన్యం పాలనకు వ్యతిరేకంగా 1944లో భువనగిరి 12వ ఆంధ్రమహాసభ పిలుపునందుకొని వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా లెవీ ధాన్యం (లెవీగళ్లు) కొలువమని నకిరేకల్ ప్రాంత రైతులు, ప్రజలు నిజాం ప్రభుత్వంపై పోరు సాగించారు. ఆనాడు విద్యార్థులుగా ఉన్న కాసనగోడుకు చెందిన పసునూరి వెంకట్‌రెడ్డి, నోములకు చెందిన ముస్కు శివారెడ్డితో పాటు ముస్కు వెంకట్‌రెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, పాలవరపు లక్ష్మీనర్సయ్య లాంటి ఎందరో నకిరేకల్ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను కదిలించి గ్రామగ్రామాన ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించారు. ఈ చైతన్యంతో చాలా గ్రామాలు రజాకార్లను తరిమి కొట్టాయి. ఈ క్రమంలో నిజాం సైన్యం నకిరేకల్ ప్రాంతం వైపు వస్తుందని తెలిసి కట్టంగూర్ మండలం అయిటిపాముల తూర్పు హైవే మీద బ్రిడ్జిని నేలమట్టం చేశారు. 1948 ఏప్రిల్ 3న నేటి కట్టంగూర్ ప్రాంతంలోని కలిమెర గ్రామం నుంచి గ్రామ పెత్తందార్ల నాయకత్వంలో లెవీ ధాన్యం నకిరేకల్‌కు తోలుక పోతున్న బండ్లను ఆపిన సంఘటనలో రజాకార్ల కాల్పుల్లో దళ నాయకుడు పాదూరి జనార్దన్‌రెడ్డి, అవుసలి కృష్ణయ్య, మరో ఘటనలో పసునూరి వెంకట్‌రెడ్డి నెలకొరిగారు. అదే సంవత్సరం కడపర్తి గ్రామానికి చెందిన కాసర్ల కృష్ణారెడ్డి అనే కార్యకర్తను కాల్చి చంపారు. లెవీగళ్లకు వ్యతిరేకంగా జరిగిన పోరులో కడపర్తి గ్రామానికి చెందిన కడారి సోమయ్య, నోముల గ్రామానికి చెందిన పన్నాల పాపిరెడ్డి లాంటి వారు అసువులు బాశారు.

విద్యా బోధనలో 'ప్రైవేట్' సహకారం మరువలేనిది

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, డీఈఓ భిక్షపతి

రామగిరి(నల్లగొండ): విద్యా బోధనలో ప్రైవేటు పాఠశాలల సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం నల్లగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్, ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ అధ్యాపకులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని వారికి హెల్త్‌కార్డు ఇవ్వాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ అమరేష్, ముక్కమల్ల రాంమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బండారు ప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్న నాయకులు

నాంపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముష్టిపల్లి, దేవత్‌పల్లి, నాంపల్లిలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండలంలోని 35మందికి లబ్ధిదారులకు రూ.8.40లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే తిరిగి వెళ్తుండగా మండల కేంద్రంలో నాంపల్లి డివిజన్ కేంద్రం చేయాలని డిమాడ్ చేస్తూ అఖిల పక్ష పార్టీ నేతలు ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ శ్వేతారవీందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడపు నర్సింహారావు, నాయకులు పాగుల వెంకట్‌రెడ్డి, యాదయ్య, గుండాల అంజయ్య, ఎన్, యాదయ్య, శ్రీశైలం, పంచాయతీరాజ్ అధికారులు తదితరులున్నారు.

వేతనాలు విడుదల చేయాలి

చండూరు : పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఎంపీడీఓకు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటాచారి, పుష్పలత, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, లక్ష్మణ్, భాస్కర్ ఉన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ టూటౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా శనివారం బీజేపీ కార్యాలయంలో ప్రధాని మోదీ చిత్ర పటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, బండారు ప్రసాద్, దాయం భూపాల్‌రెడ్డి, ఏరుకొండ హరి, గద్దం మహేష్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం పీహెచ్‌సీ వైద్యుడు దీపక్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 25 నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, లపంగి తబిత, యాదమ్మ, రోజా, బాలమణి పాల్గొన్నారు.

చండూరు : డిమాండ్ల సాధనకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 25నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆశా వర్కర్లు ప్రకటించారు. ఈ మేరకు శనివారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ మాట్లాడుతూ కనీస వేతనం 18000 నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు నీల జ్యోతి, బొల్లేటి రోజా, స్వప్న, పద్మ, రాజేశ్వరి, రాణి, సునీత, లక్ష్మి, ధనమ్మ, భాగ్య, నాగమణి, వేదవతి, మాధవి, సుజాత,భవాని, దుర్గ, పాల్గొన్నారు.

రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే కుట్ర



మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

నాంపల్లి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. శనివారం నాంపల్లి మండలంలోని మేళవాయి గ్రామంలో దోమల సత్యం స్థూపం వద్ద నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్యచారి, జనంపాట జగన్, ముదిగొండ మురళీకృష్ణ,గిరి రమ, వెంకటయ్య, రమేష్, రాజు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

కట్టంగూర్ : రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో గల పసునూరి వెంకట్‌రెడ్డి, ముసుగు వెంకట్‌రెడ్డి స్థూపాల వద్ద పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గీచిలుముల రామస్వామి, గడగోజు రవీంద్రాచారి, చిలుముల కృష్ణయ్య, గంట వెంకన్న, పొన్న అంజయ్య, నంద్యాల రాంరెడ్డి, గద్దపాటి దశరథ, సుధాకర్, పొన్న శ్రీనివాస్, గంట మల్లేష్, సూరారపు శేఖర్, సురేష్ ఉన్నారు.

అమరవీరులకు నివాళి

నకిరేకల్ : నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం అమరవీరుల స్థూపాల వద్ద నివాళుర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు బచ్చుపల్లి ప్రకాష్‌రావు, పైళ్ల లింగయ్య, కందికంటి యల్ల య్య, అంతటి వెంటయ్య, పుట్ట రాములు, బచ్చుపల్లి లక్ష్మయ్య, బొల్లెద్దు భిక్షం, కోప్పుల అంజయ్య, అయిటిపాముల తిరుమలయ్య పాల్గొన్నారు.

● అయ్యో.. గణపయ్యా



నకిరేకల్ : కాకతీయుల కాలం నాటి గణపతి విగ్రహం నిరాదరణకు గురవుతోంది. నకిరేకల్ పట్టణంలోని శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల సమీపంలోని కంపచెట్ల మధ్యలో నల్ల రాతితో ఉన్న పురాతన గణపతి విగ్రహాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ ప్రాంతంలో నూతన ఆలయాన్ని నిర్మించి బొజ్జ గణపయ్య నిత్య పూజలు అందుకునేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మర్రిగూడ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నాంపల్లి సీఐ నవీన్‌కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి మండలాల్లో మండపాలను ఏర్పాటు చేసేవారు ఆయా శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కనగల్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ అంతిరెడ్డి కోరారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. మండపాల వద్ద డిజే సౌండ్స్‌కు అనుమతి లేదన్నారు. విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మట్టి వినాయకుడి విగ్రహానికి జై..



విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాలు

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు ఏనిమిదేళ్లుగా పర్యావరణహితము కల్గించే మట్టి వినాయకుడి విగ్రహాలను తయారు చేస్తున్నారు. శనివారం ఆ స్కూల్‌లో విద్యార్థులు చెరువులోని మట్టిని తీసుకువచ్చి వినాయకుడి విగ్రహాలను పదుల సంఖ్యలో తయారు చేశారు. అనంతరం ఆ విగ్రహాలను విద్యార్థులు తమ ఇంట్లో వినాయక చవితి రోజున పూజించేందుకు తీసుకువెళ్లారు. కార్యక్రమంలో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అర్రూరీ రాజు, ఉపాధ్యాయులు స్వరూప, సంగీత, సుజాత, స్రవంతి, సుచిత్ర, మాధవి, ప్రవల్లిక పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి కోరారు. శనివారం విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ కార్యాలయం నుంచి ప్రకాశంబజార్, భాస్కర్ టాకీస్, పెద్ద గడియారం సెంటర్, రామగిరి మీదుగా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, ఏమిరెడ్డి భిక్షంరెడ్డి, యాదగిరాచారి, పోతెపాక లింగస్వామి, సిద్ధు, రాఖీ పాల్గొన్నారు.

నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలి

నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ అఖిల పక్ష పార్టీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ దీక్షలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, సూదనబోయిన రమేష్, పోలే వెంకటయ్య, గిరి రమ, గిరిస్వామి, గాదేపాక వేలాద్రి, రాజశేఖర్ రెడ్డి, సత్తయ్య తదితరులున్నారు.

భూ తగాదాలో వ్యక్తిపై హత్యాయత్నం

నాంపల్లి : భూ తగాదాలో ఓ వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన నాంపల్లి మండల పరిధిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలంలోని చిట్టంపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త బుషిపాక సంజీవ గతంలో 13 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన నాయిని నర్సింహారెడ్డి వద్ద కొనుగోలు చేశాడు. ఆ భూమి సర్వే నంబర్‌లో వేరు చోట చూపించడంతో గ్రామంలో ముమ్మడి రుక్మారెడ్డి ఇంటి పక్కన సంజీవ కడీలు పాతడానికి శనివారం కూలీలతో కలిసి పోతున్నాడు. దీంతో రుక్మారెడ్డి నీవు కొన్న భూమి ఇక్కడ లేదని సంజీవతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో రుక్మారెడ్డి పెద్ద కుమారుడు ముమ్మడి రవీందర్ రెడ్డి ఇంట్లో ఉన్న గొడ్డలితో సంజీవపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సంజీవను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ నవీన్‌కుమార్ తెలిపారు.

వైఆర్‌కేరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం



నల్లగొండలో వైఆర్‌కే రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల



వైఆర్‌కే రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న నంద్యాల నర్సింహారెడ్డి, కుటుంబ సభ్యులు

నల్లగొండ టూటౌన్ : ఆర్టీసీ కార్మికుడిగా జీవితం ప్రారంభించి కార్మిక నాయకుడిగా ఎదిగిన వైఆర్‌కే రెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర నాయకుడు నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని వసుంధర కాలనీలో నిర్వహించిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి, సీఐటీయూ మాజీ జిల్లా కోశాధికారి వైఆర్‌కే రెడ్డి సంతాప సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూనే పేదల హక్కుల కోసం, కార్మికుల వేతనాల పెంపుకోసం అనేక పోరాటాలు నిర్మించారని కొనియాడారు. అనంతరం గాయకుడు అంబటి వెంకన్న రచించిన వైఆర్‌కేరెడ్డి పోరాట పాటల సీడీని ఆవిష్కరించారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం, సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఆయన కుమారులు యానాల ప్రభాకర్‌రెడ్డి, యానాల కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పించిన మంత్రి...

ఆర్టీసీ కార్మిక నాయకుడు వైఆర్‌కే రెడ్డి సంతాప సభకు హాజరైన విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆయన చిత్ర పటానికి పూల మాలుల వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, ట్రస్మా నాయకులు కందాల పాపిరెడ్డి, గంట్ల అనంతరెడ్డి, కోడి శ్రీనివాస్, గాంధీ గ్లోబల్ సంస్థల చైర్మన్ రాజేందర్‌రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పీఆర్‌టీయూ జిల్లా బాధ్యులు, పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన



నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

నల్లగొండ టూటౌన్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగుతుంది. సమ్మెలో భాగంగా శనివారం సీడీపీఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ తీసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఎండి. సలీం, దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయలక్ష్మి, ప్రమీల, పాదూరి లక్ష్మి, జ్యోతి, యాదమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

నకిరేకల్ : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 6 రోజుకు చేరుకుంది.ఈ సమ్మెలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. గకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వంటిపాక వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ సంఘం జిల్లా అధ్యక్షురాలు పోడిచెటి నాగమణి , సీఐటీయూ నాయకులు వంటిపాక వెంకటేశ్వర్లు, లక్ష్మి ,తరలా శోభారాణి, లూర్దు మేరీ, అండాలు, లలిత, లతీఫా, జయమ్మ, అరుణ, సుష్మిత, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

చండూరు : అంగన్‌వీడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ కోరారు. శనివారం చండూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్స్ ,హెల్పర్స్ యూనియన్ నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సత్తమ్మ, తారకమ్మ, నాగమణి, రమణ, జగదీశ్వరి, సునీత పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

నల్లగొండ : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్ కోరారు. ఈ సభకు జిల్లాలోని ఓబీసీ విభాగం నియోజకవర్గ, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల కమిటీ నాయకులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎపిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

కనగల్ : కాంగ్రెస్ పార్టీ విజయభేరిని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కూసుకుంట్ల రాజారెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. గసభకు యువజన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

సభకు తరలిరావాలి

నకిరేకల్ : తుక్కుగూడలో ఆదివారం జరగబోయే కాంగ్రెస్ విజయభేరీ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ నేత దైద రవీందర్ కోరారు.నకిరేకల్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గం నుంచి 500 వావానాల్లో బయలు దేరుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదిలిరావాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పామనగుళ్ల వెంకన్న తల్లి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆ గ్రామంలో మృతురాలి ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన అదే గ్రామానికి చెందిన ఆవుల మహంకాళి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఎలికట్టె గ్రామంలో మృతి చెందిన కాటం నర్సింహ మృతదేహానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.20వేలు అందజేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ జనగాం నర్సింహ గౌడ్, నకిరేకంటి శివ, ఎలికట్టె సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపీటీసీ దశరథ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

కనగల్: మండల పరిధిలోని రేగట్టె గ్రామానికి చెందిన కట్ల చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. లిఖిత్ ఫౌండేషన్ చైర్మన్ స్వామి కుమార్ గౌడ్ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10,000నగదు సాయాన్ని ఆమె కూతురుకు అందజేశారు.

హామీ ఇచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తా

మునుగోడు: రెవెన్యూ డివిజన్ కార్యాలయం మునుగోడులో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తానని భారతీయ ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్ స్పష్టం చేశారు. మునుగోడును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 6వ రోజు కొనసాగింది.

'స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా'

నల్లగొండ టూటౌన్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు చింతకింది స్వామికుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం నల్లగొండలో స్థానికంగా ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పాలకూరి కిరణ్, మాదగాని కృష్ణ, లింగస్వామి, అనంత సైదులు, కిరణ్, సతీష్, మహేష్‌బాబు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

మునుగోడు: జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చట్ట సభల్లో అవకాశం కల్పించడం లేదని ఆరోపిస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మునుగోడులో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోల్ వినోద్ యాదవ్, డోల్‌దెబ్బ సంఘం నాయకులు యాదయ్య, అంజి, కృష్ణ, లింగస్వామి, గిరి, శ్రీను, సంజీవ్, లింగన్, సుధాకర్, సాయి, శివ, మధుకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ స్వామి

మునుగోడు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విషజ్వరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్. భాస్కర్ గౌడ్, మండల పంచాయితీ అధికారి సుమలత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

రామగిరి(నల్లగొండ): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన గుమ్మల్లి నర్సింగరావు(47) బొలేరో వాహనంలో గొర్రెలను ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నాడు.మార్గమధ్యలోఅనిశెట్టి దుప్పలపల్లి సమీపంలో మూత్ర విసర్జన చేసేందుకు రోడ్డు పకన్న వాహనం నిలిపాడు. ఇదే సమయంలో లారీ వెనుక నుంచి బొలేరోను ఢీకొట్టడంతో నర్సింగరావుకు తగిలింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కోసం నల్లగొండ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.ధర్మా తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయునులు రేవతి, శ్రీవిద్యలు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. శనివారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారిని ఆ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పోలేపల్లి సత్యానారాయణ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక, పద్మజ, కవిత, సైదులు, వనజ, మంజుల, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' ప్రచార కరపత్రాల విడుదల

నకిరేకల్ : ఎస్సీ వర్గీకరణ కోసం ఎంఆఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 20న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లో శనివారం ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు కందికంటి అంజయ్య , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి వంటల ఆనంద్ బాబు విడుదల చేశారు.